క్లుప్తంగా

25 నుంచి బ్రహ్మోత్సవాలు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట కొండపై ఉన్న శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ 52వ బ్రహ్మోత్సవాలను ఈనెల 25 – 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. 25న సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహావచనం, రక్షాబంధనం, వేద పారాయణం, అరగింపు, హారతి, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి 10 గంటలకు ద్వార బంధనం, 26వ తేదీ ఉదయం 6గంటలకు ప్రభోదిక వేదపారాయణం, 8గంటలకు అభిషేకం, 9.30 గంటలకు హోమం, 10.30 గంటలకు ధ్వజారోహణ, మధ్యాహ్నం 12గంటలకు స్వామి తిరుకల్యాణ మహోత్సవం, 27వ తేదీ సాయంత్రం 4గంటలకు స్వామివారి పల్లకి సేవ, గ్రామోత్సవం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

కనుల విందుగా తిరు కల్యాణోత్సవం





జగద్గిరిగుట్ట: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శనివారం జగద్గిరిగుట్ట కొండపై ఉన్న గోవిందరాజ స్వామి ఆలయంలో తిరు కల్యాణోత్సవం నిర్వహించారు. గోదాదేవి, గోవిందరాజ స్వామి ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చనల మధ్య కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరు కల్యాణాన్ని తిలకించారు.

భోగి మంటలు.. చూడచక్క ముగ్గులు



రంగారెడ్డినగర్: భోగి పండుగను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు భోగి పండుగకు స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. అదే విధంగా ఆయా ప్రాంతాల్లో భోగి మంట వేసి కుటుంబ సమేతంగా పండుగలో పాల్గొన్నారు. నూతన వస్త్రాలు ధరించి, వివిధం వంటకాలతో బంధు మిత్రుల సమేతంగా సుఖసంతోషాల మధ్య భోగి పండుగను జరుపుకున్నారు.

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మనగర్–బీ కమ్యూనిటీ హాలు వద్ద శనివారం సృజన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసిన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.



మహిళలకు బహుమతులు అందజేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

జాతరకు ముస్తాబు

- ఈ నెల 20 – 27 వరకు చిత్తారమ్మ జాతర
- ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



గాజులరామారం శ్రీ చిత్తారమ్మ దేవి..



గాజులరామారం -షాపూర్‌నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం



సుభాష్‌నగర్: గాజులరామారంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భక్తుల కొంగు బంగారం శ్రీచిత్తారమ్మదేవి. రాష్ట్రంలో జరిగే ప్రధాన జాతరలో చెప్పుకోతగ్గది చిత్తారమ్మదేవి జాతర ఒకటి. స్థానికంగా ఈ ఆలయం భక్తుల పాలిట ఆరాధ్య దేవతగా ప్రసిద్ధికెక్కింది. ప్రతి ఏటా జనవరి నెలలో జరిగే ఈ జాతర రాష్ట్రంలో జరిగే ప్రధాన జాతరల సరసనగా వెలుగొందింది. దినదిన ప్రవర్త మానంగా అభివృద్ధి చెందుతూ కోరిన వారికి కొంగుబంగారంగా అశేష భక్త నిరాజనాలు అందుకుంటుంది. 1974లో వెలిసిన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది.

జాతర విశేషాలు..

ఈనెల 20 నుంచి 27 వరకు ఎనిమిది రోజులు పాటు ఈ జాతర జరుగనుంది. 20న గణపతి పూజ, అగ్ని ప్రతిష్ఠ, 21న ఆవాహియా దేవతా హోమాలు చండీహోమం, 22 ఆదివారం ప్రధాన జాతర, అభిషేకాలు, ఒడి బియ్యం, బోనాలు,ఊరేగింపు, పోతరాజుల విన్యాసం, వినోద కార్యక్రమాలు ఉంటాయి. 23న రంగం దివ్యవాణి, 24, 25, 26 లలో కుంకుమార్చనలు జరుగుతాయి. 27న అన్నదానం ఉంటుంది.

ఇతర ప్రాంతాల నుంచిభక్తులు..

అమ్మవారి జాతరకు స్థానికంగానే నుంచి కాకుండా మెదక్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్ జిల్లాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి భక్తుల పెద్ద సంఖ్యలో తరలివస్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శించుకుంటారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోతుంది.

పల్లె వాతావరణం..

ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి ఆలయానికి అర కిలోమీటర్ వరకు చుట్టూ డేరాలు వేసుకుని వారం రోజుల పాటు ఉంటారు.స్థానికంగా గాజులరామారం, మెట్‌కానిగూడ, ఇతర బస్తీలు, కాలనీలా ఇళ్లకు బంధువులు రావడంతో వారం రోజుల పాటు పండగ వాతావరణం వాతావరణం ఉట్టిపడుతుంది.

పోలీస్ భద్రత...

జాతరలో ఎలాంటి అనర్థాలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తారు. స్థానిక పోలీస్‌స్టేషన్ జీడిమెట్ల నుంచి కాకుండా, బాలానగర్ డీసీపీ పరిధిలోని ఠానాల నుంచి పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. జాతర పూర్తిగా పోలీసు నిఘాలో ఉంటుంది.

ప్రత్యేక బస్సులు...

భక్తుల సౌకర్యార్థం సికింద్రాబాద్, బాలానగర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు.

ఏర్పాట్లు...

పది రోజుల నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరకు అమ్మవారి ఆలయం ముస్తాబవుతోంది. ప్రతి ఏడాదికి పెరుగుతున్న భక్తుల దృష్టిలో ఉంచుకుని తగు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ పేర్కొంది.



షాపూర్‌నగర్-జీడిమెట్ల ప్రధాన రోడ్డు



పండగకు సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్నంలోని ప్రజలు పల్లెటూళ్లకు పయనమయ్యారు. శుక్ర,శనివారాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లడంతో నగరం బోసిపోయింది. కుత్బుల్లాపూర్‌లోని నిత్యం రద్దీగా ఉండే సుచిత్రలోనే 44వ జాతీయ రహదారి, షాపునగర్‌లోని నర్సాపూర్ రాష్ట్ర రహదారి వాహనాలు లేక బోసిపోయాయి.

3కిలోలతో ఆంజనేయస్వామికి వెండి తొడుగు



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి ప్రసూననగర్ శ్రీకోదండ రామాలయంలోని అంజనేయస్వామికి శనివారం కాలనీకి చెందిన మనోజ్‌కుమార్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి సోదరులు రూ.2.4 లక్షలు వచ్చించి చేయించిన 3 కిలోల వెండి తొడుగును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు తీర్థ ప్రసాదములు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముప్పిడి రాంచందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన మహిళను గుర్తించిన పోలీసులు



రత్నమాల (ఫైల్)

దుండిగల్: హత్యకు గురైన గుర్తు తెలియని మహిళను దుండిగల్ పోలీసులు గుర్తించారు. సూరారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక ఉన్న వెంకట్రామ్‌నగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని ఓ పాడుబడ్డ గదిలో శుక్రవారం ఓ మహిళ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా సదరు మహిళను సూరారం శివాలయనగర్‌కు చెందిన నారాయణరెడ్డి భార్య రత్నమాల (60)గా గుర్తించారు. ఆమె జీడిమెట్లలో టీస్టాల్ నడుపుతోందని, హత్యకు గల కారణాలు తెలియరాలేదని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

విస్తరించిన రోడ్డులో..
దుకాణ సముదాయాలు

చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



ఐడీపీఎల్ రోడ్డు పక్కగా నిలిపిన వాహనాలు, అమ్మకానికి ఉంచిన డ్రమ్ములు

చింతల్: వివిధ విభాగ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఐడీపీఎల్ నుంచి నెహ్రూనగర్ వరకు రూ.1.70 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ చేపడితే నేడు అక్రమ పార్కింగ్‌లకు ఈ రోడ్డు అడ్డాగా మారిందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఐడీపీఎల్ సిగ్నల్ నుంచి ఎర్రగోడల వరకు రోడ్డుకు ఇరువైపులా డీసీఎంలు, ఆటో ట్రాలీల అక్రమ పార్కింగ్ చేపడుతూ వస్తున్నారు. మరోవైపు కొంతమంది కారు, ఆటోల మెకానికులు రోడ్డు పక్కన షటర్లకు కిరాయి తీసుకుని వాహనాల రిపేర్లను రోడ్లపైనే చేపడుతుండటంతో రోడ్డు మరింత కుచించుకుపోతుంది. గతంలో రెండు లైన్లు ఉన్న రోడ్డును రూ.1.79 కోట్లు వెచ్చించడంతో మూడు లైన్లుగా మారింది.

- అక్రమ పార్కింగ్ చేపట్టడంతో మరలా రెండు లైన్లకే పరిమితమైంది. ఇప్పటికే ఈ రోడ్డుకు డెత్ రోడ్డుగా పేరు ఉండగా ఆ పేరును మరల తెరపైకి తెచ్చినట్లు అయిందని వాహనదారులు పేర్కొంటున్నారు. రోడ్డుకి ఇరువైపులా పలు దుకాణ సముదాయాలు, వాహనాలు మరమ్మతులు అక్రమ పార్కింగ్ చేపడుతున్నా సంబంధిత ట్రాఫిక్, ఆర్‌అండ్‌బీ, జీహెచ్ఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జీహెచ్ఎంసీ నుంచి ఏఎంహెచ్‌వో ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి తూతూమంత్రంగా జరిమానాలు విధించి వెళ్లిపోయారు. అనంతరం మరలా సదరు దుకాణ సముదాయల నిర్వాహకులు యథావిధిగా రోడ్డుకు ఆనుకొని దుకాణాలను తెరిచి అమ్మకాలు చేపట్టడం విశేషం.

ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు

శామీర్‌పేట్: శామీర్‌పేట పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు చెలరేగిన ఘటన శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ నుంచి శామీర్‌పేట వైపు వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సీఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

సంక్రాంతిని సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే వివేకానంద్



రంగారెడ్డినగర్‌లో జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: సంక్రాంతి పండుగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాజులరామారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దాసారం హరిబాబు సంక్రాంతి పండుగ సందర్భంగా రూపొందించిన గాలిపటాన్ని ఎమ్మెల్యే ఎగురవేశారు.

- గాజులరామారం డివిజన్ కమలమ్మ కాలనీలో రూ.35 లక్షలతో చేపట్టిన తాగునీరు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తైన సందర్భంగా సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి సత్కరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రమేష్, ప్రసాద్, భీమ్‌జీరామ్, కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.
- జీడిమెట్ల డివిజన్ ఎన్‌సీఎల్ కాలనీ సౌత్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సహిత శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం, గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన శ్రీగోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంఎస్ రాజు, సాంబశివరాజు, వార్డు సభ్యురాలు ఇందిరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సోమిరెడ్డి, సురేంద్రనాథరెడ్డి, కృష్ణారెడ్డి, కాలనీ జనరల్ సెక్రటరీ సతీష్‌బాబు, చిన్నచౌదరి తదితరులు పాల్గొన్నారు.
- రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గురుమూర్తినగర్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన జీపీఎల్ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్ల సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వసీం, శన్న, రమ్మిగౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ముస్తాబు

- ఈ నెల 20 – 27 వరకు చిత్తారమ్మ జాతర
- ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


గాజులరామారం శ్రీ చిత్తారమ్మ దేవి..


గాజులరామారం -షాపూర్‌నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం



సుభాష్‌నగర్: గాజులరామారంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న భక్తుల కొంగు బంగారం శ్రీచిత్తారమ్మదేవి. రాష్ట్రంలో జరిగే ప్రధాన జాతరలో చెప్పుకోతగ్గది చిత్తారమ్మదేవి జాతర ఒకటి. స్థానికంగా ఈ ఆలయం భక్తుల పాలిట ఆరాధ్య దేవతగా ప్రసిద్ధికెక్కింది. ప్రతి ఏటా జనవరి నెలలో జరిగే ఈ జాతర రాష్ట్రంలో జరిగే ప్రధాన జాతరల సరసనగా వెలుగొందింది. దినదిన ప్రవర్థ మానంగా అభివృద్ధి చెందుతూ కోరిన వారికి కొంగుబంగారంగా అశేష భక్త నిరాజనాలు అందుకుంటుంది. 1974లో వెలిసిన ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ వచ్చింది.

జాతర విశేషాలు..

ఈనెల 20 నుంచి 27 వరకు ఎనిమిది రోజులు పాటు ఈ జాతర జరుగనుంది. 20న గణపతి పూజ, అగ్ని ప్రతిష్ఠ, 21న ఆవాహియా దేవతా హోమాలు చండీహోమం, 22 ఆదివారం ప్రధాన జాతర, అభిషేకాలు, ఒడి బియ్యం, బోనాలు,ఊరేగింపు, పోతరాజుల విన్యాసం, వినోద కార్యక్రమాలు ఉంటాయి. 23న రంగం దివ్యవాణి, 24, 25, 26 లలో కుంకుమార్చనలు జరుగుతాయి. 27న అన్నదానం ఉంటుంది.

ఇతర ప్రాంతాల నుంచిభక్తులు..

అమ్మవారి జాతరకు స్థానికంగానే నుంచి కాకుండా మెదక్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్ జిల్లాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి భక్తుల పెద్ద సంఖ్యలో తరలివస్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శించుకుంటారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోతుంది.

పల్లె వాతావరణం..

ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి ఆలయానికి అర కిలోమీటర్ వరకు చుట్టూ డేరాలు వేసుకుని వారం రోజుల పాటు ఉంటారు.స్థానికంగా గాజులరామారం, మెట్‌కానిగూడ, ఇతర బస్తీలు, కాలనీలా ఇళ్లకు బంధువులు రావడంతో వారం రోజుల పాటు పండగ వాతావరణం వాతావరణం ఉట్టిపడుతుంది.

పోలీస్ భద్రత...

జాతరలో ఎలాంటి అనర్థాలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తారు. స్థానిక పోలీస్‌స్టేషన్ జీడిమెట్ల నుంచి కాకుండా, బాలానగర్ డీసీపీ పరిధిలోని ఠానాల నుంచి పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. జాతర పూర్తిగా పోలీసు నిఘాలో ఉంటుంది.

ప్రత్యేక బస్సులు...

భక్తుల సౌకర్యార్థం సికింద్రాబాద్, బాలానగర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు.

ఏర్పాట్లు...

పది రోజుల నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరకు అమ్మవారి ఆలయం ముస్తాబవుతోంది. ప్రతి ఏడాదికి పెరుగుతున్న భక్తుల దృష్టిలో ఉంచుకుని తగు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ పేర్కొంది.



షాపూర్‌నగర్-జీడిమెట్ల ప్రధాన రోడ్డు



పండగకు సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్నంలోని ప్రజలు పల్లెటూళ్లకు పయనమయ్యారు. శుక్ర,శనివారాల్లో పెద్ద ఎత్తున తరలి వెళ్లడంతో నగరం బోసిపోయింది. కుత్బుల్లాపూర్‌లోని నిత్యం రద్దీగా ఉండే సుచిత్రలోనే 44వ జాతీయ రహదారి, షాపునగర్‌లోని నర్సాపూర్ రాష్ట్ర రహదారి వాహనాలు లేక బోసిపోయాయి.

క్లుప్తంగా

25 నుంచి బ్రహ్మోత్సవాలు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట కొండపై ఉన్న శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ 52వ బ్రహ్మోత్సవాలను ఈనెల 25 – 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. 25న సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనారాధన, స్వస్తి పుణ్యాహావచనం, రక్షాబంధనం, వేద పారాయణం, ఆరగింపు, హారతి, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి 10 గంటలకు ద్వార బంధనం, 26వ తేదీ ఉదయం 6గంటలకు ప్రభోదిక వేదపారాయణం, 8గంటలకు అభిషేకం, 9.30 గంటలకు హోమం, 10.30 గంటలకు ధ్వజారోహణ, మధ్యాహ్నం 12గంటలకు స్వామి తిరుకల్యాణ మహోత్సవం, 27వ తేదీ సాయంత్రం 4గంటలకు స్వామివారి పల్లకి సేవ, గ్రామోత్సవం ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

కనుల విందుగా తిరు కల్యాణోత్సవం





జగద్గిరిగుట్ట: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని శనివారం జగద్గిరిగుట్ట కొండపై ఉన్న గోవిందరాజ స్వామి ఆలయంలో తిరు కల్యాణోత్సవం నిర్వహించారు. గోదాదేవి, గోవిందరాజ స్వామి ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చనల మధ్య కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరు కల్యాణాన్ని తిలకించారు.

భోగి మంటలు.. చూడచక్క ముగ్గులు



రంగారెడ్డినగర్: భోగి పండుగను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు మహిళలు భోగి పండుగకు స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. అదే విధంగా ఆయా ప్రాంతాల్లో భోగి మంట వేసి కుటుంబ సమేతంగా పండుగలో పాల్గొన్నారు. నూతన వస్త్రాలు ధరించి, వివిధం వంటకాలతో బంధు మిత్రుల సమేతంగా సుఖసంతోషాల మధ్య భోగి పండుగను జరుపుకున్నారు.

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మనగర్–బీ కమ్యూనిటీ హాలు వద్ద శనివారం సృజన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసిన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి సంతోష్ పాల్గొన్నారు.


మహిళలకు బహుమతులు అందజేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

3కిలోలతో ఆంజనేయస్వామికి వెండి తొడుగు



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి ప్రసూననగర్ శ్రీకోదండ రామాలయంలోని అంజనేయస్వామికి శనివారం కాలనీకి చెందిన మనోజ్‌కుమార్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి సోదరులు రూ.2.4 లక్షలు వచ్చించి చేయించిన 3 కిలోల వెండి తొడుగును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు తీర్థ ప్రసాదములు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముప్పిడి రాంచందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన మహిళను గుర్తించిన పోలీసులు


రత్నమాల (ఫైల్)

దుండిగల్: హత్యకు గురైన గుర్తు తెలియని మహిళను దుండిగల్ పోలీసులు గుర్తించారు. సూరారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వెనుక ఉన్న వెంకట్రామ్‌నగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలోని ఓ పాడుబడ్డ గదిలో శుక్రవారం ఓ మహిళ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా సదరు మహిళను సూరారం శివాలయనగర్‌కు చెందిన నారాయణరెడ్డి భార్య రత్నమాల (60)గా గుర్తించారు. ఆమె జీడిమెట్లలో టీస్టాల్ నడుపుతోందని, హత్యకు గల కారణాలు తెలియరాలేదని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు.

ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు

శామీర్‌పేట్: శామీర్‌పేట పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు చెలరేగిన ఘటన శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ నుంచి శామీర్‌పేట వైపు వస్తున్న ఆయిల్ ట్యాంకర్ ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సీఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

విస్తరించిన రోడ్డులో..
దుకాణ సముదాయాలు

చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు


ఐడీపీఎల్ రోడ్డు పక్కగా నిలిపిన వాహనాలు, అమ్మకానికి ఉంచిన డ్రమ్ములు

చింతల్: వివిధ విభాగ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఐడీపీఎల్ నుంచి నెహ్రూనగర్ వరకు రూ.1.70 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ చేపడితే నేడు అక్రమ పార్కింగ్‌లకు ఈ రోడ్డు అడ్డాగా మారిందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఐడీపీఎల్ సిగ్నల్ నుంచి ఎర్రగోడల వరకు రోడ్డుకు ఇరువైపులా డీసీఎంలు, ఆటో ట్రాలీల అక్రమ పార్కింగ్ చేపడుతూ వస్తున్నారు. మరోవైపు కొంతమంది కారు, ఆటోల మెకానికులు రోడ్డు పక్కన షటర్లకు కిరాయి తీసుకుని వాహనాల రిపేర్లను రోడ్లపైనే చేపడుతుండటంతో రోడ్డు మరింత కుచించుకుపోతుంది. గతంలో రెండు లైన్లు ఉన్న రోడ్డును రూ.1.79 కోట్లు వెచ్చించడంతో మూడు లైన్లుగా మారింది.

- అక్రమ పార్కింగ్ చేపట్టడంతో మరలా రెండు లైన్లకే పరిమితమైంది. ఇప్పటికే ఈ రోడ్డుకు డెత్ రోడ్డుగా పేరు ఉండగా ఆ పేరును మరల తెరపైకి తెచ్చినట్లు అయిందని వాహనదారులు పేర్కొంటున్నారు. రోడ్డుకి ఇరువైపులా పలు దుకాణ సముదాయాలు, వాహనాలు మరమ్మతులు అక్రమ పార్కింగ్ చేపడుతున్నా సంబంధిత ట్రాఫిక్, ఆర్అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జీహెచ్‌ఎంసీ నుంచి ఏఎంహెచ్‌వో ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి తూతూమంత్రంగా జరిమానాలు విధించి వెళ్లిపోయారు. అనంతరం మరలా సదరు దుకాణ సముదాయల నిర్వాహకులు యథావిధిగా రోడ్డుకు ఆనుకొని దుకాణాలను తెరిచి అమ్మకాలు చేపట్టడం విశేషం.

సంక్రాంతిని సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే వివేకానంద్


రంగారెడ్డినగర్‌లో జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: సంక్రాంతి పండుగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాజులరామారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దాసారం హరిబాబు సంక్రాంతి పండుగ సందర్భంగా రూపొందించిన గాలిపటాన్ని ఎమ్మెల్యే ఎగురవేశారు.

- గాజులరామారం డివిజన్ కమలమ్మ కాలనీలో రూ.35 లక్షలతో చేపట్టిన తాగునీరు, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తైన సందర్భంగా సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేసి సత్కరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రమేష్, ప్రసాద్, భీమ్‌జీరామ్, కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.
- జీడిమెట్ల డివిజన్ ఎస్‌సీఎల్ కాలనీ సౌత్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన శ్రీగోదా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంఎస్ రాజు, సాంబశివరాజు, వార్డు సభ్యురాలు ఇందిరారెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు సోమిరెడ్డి, సురేంద్రనాథరెడ్డి, కృష్ణారెడ్డి, కాలనీ జనరల్ సెక్రటరీ సతీష్‌బాబు, చిన్నచౌదరి తదితరులు పాల్గొన్నారు.
- రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గురుమూర్తినగర్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన జీపీఎల్ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్ల సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వసీం, శన్ను, రమ్మిగౌడ్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.